విరామ రచయిత కథ

# బడ్జెట్ జీవితం ... చూద్దు...




అవసరాలను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, అవకాశాల మేరకు జీవితాన్ని మలుచుకోవడం నా అలవాటు.

ఇది ఈనాటిది కాదు.

తెలిసీ తెలియని వయసునుంచే అని జ్ఞాపకం! కాకపోతే ఉద్యోగంలో చేరినప్పట్నుంచే జీవితానికి కావల్సిన అవసరాలని రూపాయి పైసల్తో సర్దుకొస్తున్నాను.

చిన్నప్పట్నుంచీ తినీ తినకా చాలీ చాలక గడిచిన ఒంటరి జీవితం. అష్టకష్టాలుపడి బి.ఏ. దాకా వారాల బ్రతుకులో నెగ్గుకొచ్చి, నిరుద్యోగం విసిరిన వలలో విసుగెత్తి, తప్పించుకుని, జీవితంలో రాజీపడడం కోసం చిల్లరబతుకు గడిపి, కొండరాళ్లలోంచి దాటిన నది మైదానంలో ప్రశాంతంగా, నిలకడగా నడిచినట్టుగా ఇదిగో ఈ నాలుగొందల గుమాస్తా జీవితానికి జతకలిపేశాను...

సర్దుకుపోవడం నా జీవితం!

ఈ దేశంలో ఎంత చదివినా, ఎంత మేధావి అయినా, ఏ నాయకుడు పోయి, ఏ ప్రభుత్వమొచ్చినా ఏ భద్రతాలేని ప్రజల బ్రతుకే నాకు ఈ సర్దుకుపోవడం అనే అలవాటుని నేర్పింది.

అందుకే...

ఏ పనిచేసినా ఓ పద్ధతి, ఓ లెక్క, ఓ ప్లాను ప్రకారం చెయ్యడం అలవాటు చేసుకున్నాను.

ఏదో ఓ గడ్డుక్షణాన ఎదురయ్యే ఇబ్బంది కోసం ఇల్లంటుకున్నపుడే బావితవ్వే రిస్కు తీసుకోవడం కన్నా ఈ ముందు చూపు

నయం- అది నా భావన.

ఇదిగో... ఇదీ నా బడ్జెట్....

జానా బెత్తెడున్న చీకటి కొట్టులాంటి ఈ గదికి అద్దె నూటయిదు రూపాయలు (కరెంటు, నీళ్లతోసహా). కిలో ఒక్కింటికి మూడుంపావలా చొప్పున పదిహేను కిలోల బియ్యం నలభై



ఎనిమిది రూపాయల డెబ్భై అయిదు పైసలు. ఒక కిలో మంచి నూనె, వందగ్రాముల కొబ్బరినూనె కలిపి ఇరవైరూపాయల ఏభై పైసలు... రెండు వొంటి సబ్బులు, మూడు బట్టల సబ్బులకీ కలిపి పదిహేను రూపాయలు... పప్పులు ఉప్పులూ లాంటి కిరాణా సరుకులన్నింటికీ కలిపి డెబ్భైరూపాయలు. ఆదివారాలు మినహాయించి ఆఫీసుకు వెళ్లేందుకు బస్సు ఛార్జీలు పద్దెనిమిది రూపాయలు. నిరుద్యోగపు రోజుల్లో అలవాటైన సిగరెట్లకి ఇరవై రెండు రూపాయల యాభయిపైసలు... నెలకి నీళ్లపాల ఖర్చు ఇరవై రెండు రూపాయల డెబ్భై పైసలు. వంటకి కావల్సిన కిరోసిన్ ఖర్చు (బ్లాకులో) పదిహేను రూపాయలు. కూరగాయలకి ఇరవై రూపాయలు... లలితకి నెలకి నలభై రూపాయలు...

మొత్తం మూడువందల తొంభై అయిదు రూపాయల ఇరవై అయిదు పైసలు.

కాని నాకు మా కంపెనీవారు కటింగులు మినహాయించుకుని జీతంగా ఇస్తున్నది. మూడువందల తొంభైఅయిదు రూపాయలు మాత్రం.

అంటే నా ఆదాయంలో పావలా లోటు.

ఇందుకు నేను ఎక్కువగా చింతించను.

ఎందుకంటే అప్పుడప్పుడు కంపెనీకి శెలవులు వస్తాయి. అట్లాంటప్పుడు ఆనాటి బస్సు ఛార్జీలు ఆదా. లేదా ఎవరో మిత్రుడు కలిసి తనే టికెట్ తీసుకుంటాడు మరోసారి ఏ పరిచయస్తుడో టీ తాగిస్తాడు. ఇంకెవరో హోటల్లో టిఫిన్ పెట్టించి, సిగరెట్ ఆఫర్ చేస్తారు.

ఇటువంటి మిగుళ్లు తాలూకు డబ్బు ఓ చిన్న డబ్బాలో పడేసి వుంచుతాను.

ఎప్పుడైనా, ఎందుకైనా తక్కువపడినా లేదా ఏ జ్వరమో, తలనొప్పో వస్తే డాక్టర్‌కీ, మందులకీ ఉపయోగిస్తుంది.

అదృష్టవశాత్తూ ఏడాదికోసారి వచ్చే బోనసు- బట్టలూ, చెప్పులూ లాంటి అవసరాలకి పనికొస్తుంది.

అంతగా తప్పని అవసరం ఏదైనా వస్తే అది మాని ఇది, ఇది మాని, ఖర్చులు ఎడ్జెస్టు చేసుకుంటాను.

***

ప్రభుత్వం మారిపోయిందని చంకలు గుద్దుకుంటున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు. ఎవరి నోట విన్నా ఒకే మాట. రామరాజ్యం వచ్చిందని.

నాకు నవ్వొచ్చింది.

అయిదేళ్లకో, లేక వాళ్లకి బుద్ధి పుట్టినప్పుడో ఎన్నికలు జరిపి, ప్రభుత్వం మారిపోయినంత మాత్రాన ఏం ఒరుగుతోంది. తిండిగింజలు చవకైపోయినాయా? కాలేజీలో సీట్లు సులభంగా దొరుకుతున్నాయా? డిగ్రీ తీసుకోగానే లేదనకుండా ఉద్యోగాలిస్తున్నారా? వ్యాపారులు లాభాలు తగ్గించుకొని అమ్మకాలు చేస్తున్నారా? పంచదార, కిరోసిన్ లాంటివి బ్లాకులో కాకుండా విరివిగా కంట్రోలు రేటుకే దొరుకుతున్నాయా?

మరెందుకీ హడావుడి?

నిజానికి ప్రభుత్వాలు ఎన్ని మారినా సామాన్యునికి ఒరిగేదేమీ లేదని క్రితం నెల నా బడ్జెట్ చూస్తే తెలుస్తుంది.

బస్సు ఛార్జీలు పెంచడంవల్ల నాకు ఆ ఖర్చు పద్దెనిమిదినుంచి ఇరవైమూడు రూపాయలకి తేలింది. కిరోసిన్ లీటర్‌కి ఏభైపైసలు పెంచారు అంటే ప్రతి నెల పదిహేను అయ్యేది ఇప్పుడు అదనంగా రెండు రూపాయల ఏభైపైసలు పెరిగింది. కూరగాయలు, ఉల్లిపాయల ధరలు పెరిగాయి.

వీటన్నింటివల్లా ఇప్పుడు నా ఆదాయంలో దాదాపు పదిహేను రూపాయల లోటు కనిపిస్తోంది.

అందుకే సాధ్యమైనంతవరకు ఖర్చులు తగ్గించాను.

రెండు కిలోల బియ్యం తగ్గించాను. రెండే బట్టల సబ్బులు వాడుతున్నాను. సరుకులన్నీ వంద, రెండు వందల గ్రాములు తగ్గించాను. పెరిగిన బస్సు ఛార్జీలు దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యానికి మంచిదన్న వంకబెట్టుకుని రెండు స్టేజీలు ముందే దిగి నడుస్తున్నాను. ఒక లీటరు కిరోసిన్ తగ్గించేసి వంట తగ్గించేశాను. సిగరెట్లు తగ్గించాను.

ఇంకా నయం.

ఇంటివాడు అద్దె పెంచలేదు.

ఇట్లాగ కడుపు కట్టుకుని, చిన్న చిన్న కోరికల్ని నిర్దాక్షిణ్యంగా చంపేసుకుంటున్నా లోటు ఎప్పుడూ లోటే.

తలుపు చప్పుడయితే వెళ్లి తీశా.

లలిత.

***

చంద్ర ఇంటర్వ్యూ సమయంలో కథ ప్రచురించలేదు. అందుకే ఈ విరామ కథ

లలిత వెళ్లిపోవడానికి లేచింది. గది మూలకెళ్లి కాళ్లు కడుక్కుంది.

విరిగిపోయిన అద్దంముక్కలో చూసుకుంటూ జుట్టు సర్దుకుంది. చీరంతా దులిపి, విప్పి, మళ్లీ చక్కగా కట్టుకుంది. పవిటను పెదాల మధ్య నొక్కి చేతుల్ని వెనక్కి కదిల్చి బ్రాని సరిచేసుకుని జాకెట్ హుక్స్ పెట్టుకుంది.

నేలమీద పరచిన పక్కమీదే పడుకుని అంతవరకు నా ఇరవై తొమ్మిది సంవత్సరాల మగబతుక్కి ఒక ఊరట, ఒక ఆనందం, ఒక తృప్తిని కలిగించిన ఆడతోడుని, లలితని గమనిస్తూనే ఉన్నాను.

చాలీచాలని జీతంరాళ్లతో, ధరలు పెరిగి రోజురోజుకీ ఎంత ఇరుకైపోయినా నేను ఎన్ని కోరికల్ని చంపుకునయినా నా బడ్జెట్‌లో ప్రతినెలా నలభై రూపాయలు తప్పకుండా లలితకోసం- తను నా కోసం నెలకి రెండుసార్లు అందిస్తున్న ఆడ ఆనందం కోసం మిగులుస్తాను.

సెక్స్ అనే అవసరానికి నాలుగొందల ఇరుకు జీవితంలోకి ఇంకో మనిషిని పెళ్లాడి, బ్రతికే సాధ్యంకాని పరిస్థితిని నేను బాగా ఊహించగలను.

అందుకే....

లలితతో ఈ ఒప్పందం!

ఆమె నాకోసం నెలకి రెండుసార్లు నా గదికి వస్తుంది.

నేను ఆమెకి ప్రతిసారి ఇరవై యిచ్చుకుంటాను.

పవిటను చివరంటా పట్టుకుని ఎత్తి భుజాలమీదుగా కప్పుకుంది.

అంటే-

మరో క్షణానికి లలిత తలుపులు తీసుకుని వెళ్లిపోతుంది.

నేను పక్కమీంచి చటుక్కున లేచి గోడకు తగిలించిన చొక్కా అందుకున్నాను.

జేబులోంచి డబ్బుతీసి ఇరవై రూపాయలు తీసాను...

లలిత నా దగ్గరగా వచ్చింది.

డబ్బు అందిస్తూ 'థాంక్స్' అన్నాను.

లలిత చిన్నగా నవ్వింది.

అందించిన డబ్బు తీసుకుంది.

చొక్కా మళ్లీ గోడకి వేళ్లాడేసాను.

వెనక్కి తిరిగితే లలిత ఇంకా అక్కడే నిలబడి ఉంది.



**మరిన్ని 'హాట్' దృశ్యాలు!**

'జిస్మ్'లో తన బాయ్ ఫ్రెండ్‌తో విచ్చలవిడిగా చేసినందుకే బయట కనిపించినప్పుడు బిపాశాబసును జనం చుట్టుముట్టేశారు. ఇప్పుడు 'ఫుట్ పాత్' చిత్రం చూస్తే జనానికి తప్పకుండా పిచ్చెత్తిపోతుందంటున్నారు దృశ్యాలు చూసినవాళ్లు. ఆఫ్తాబ్, బిపాశ కలిసి కనిపించిన హాటెస్ట్ సన్నివేశాలు మరీ గుండెలను దడదడలాడిస్తున్నాయంటున్నారు. ఈ సారి బయటికి వచ్చేటప్పుడు, బిపాశ, నిలువునా కవచం ధరించాల్సుంటుందేమో!

"మరి..." అంది లలిత.

"ఏమిటి లలితా!" అనడిగాను.

"ఏమీ లేదు.." అని కాస్సేపాగి "మీకూ తెలుసు. నాకు మరో సంపాదన లేదు. రోజులేమో మండిపోతున్నాయి. నా కుటుంబంపట్ల నాకు ఉన్న బాధ్యత మీకు తెలుసు." అంది.

నాకు ఆశ్చర్యంగా ఉంది.

లలిత నాతో వున్న దాదాపు రెండు గంటల సమయంలో ఏమీ మాట్లాడదు. చాలా మౌనంగా మా అవసరాలు విసిరిన వలల్లో కలుస్తాం తప్ప, నంగినంగి మాటలతో, తెచ్చిపెట్టుకున్న ఆనందంతో మేమెప్పుడూ మలినమవలేదు.

నాకు సెక్స్ అవసరం. తనకి డబ్బు అవసరం అన్న నిజంలోనే కలుస్తాం. అంతకన్నా పరస్పరం ఒకర్నించి మరొకరం ఏమీ ఆశించం.

అలాంటిది ఇప్పుడు-

"చెప్పు లలితా..." అని అన్నాను.

"మరేమీ అనుకోవద్దు ఇకనుంచి తడవకి ముప్పై యిస్తే నాకు కొంచెం సులువవుతుంది." అంది.

నేను ఏమీ మాట్లాడలేదు.

"ఏమిటీ... మాట్లాడరేం? మీకు ఇబ్బంది అవుతే... మీ పరిస్థితి నేను అర్థం చేసుకోగలను.." అంది. వెనక్కి తిరిగింది వెళ్లిపోవడానికి.

"ఉండు లలితా!" అంటూ మళ్లీ చొక్కాలోంచి మరో పదినోటు తీసి అందించాను.

క్షణంసేపు నాకేసి సూటిగా చూసింది.

నోటు అందుకుంది- అందుకుంటూ "సారీ" అంది.

"పర్లేదులే!" అన్నాను.

"వెళ్లొస్తాను" అని తలుపు తీసింది.

బైట వీధిలో వెలతురు లేదు. అంతా చీకటిగా ఉంది.

ఈ నెలనుంచి లలితకి తడవకి ముప్ఫయిరూపాయలు ఇవ్వాలి. ముప్ఫయి రూపాయలు!

అందుకోసం నేను మళ్లీ మిగతా ఖర్చులు అడ్జెస్ట్ చేసుకోవాలి.

"లలితా" అని గబుక్కున అన్నాను.

ఆగింది-

ఏమిటన్నట్టు గుమ్మంలో నుంచుంది.

"ఇకనుంచి నెలకి ఒకేసారి రా! ప్లీజ్... నిన్ను రెండుసార్లు రమ్మనడానికి నా నెలసరి బడ్జెట్ పర్మిట్ చేయదేమో..." అన్నాను.

లలిత మొహంలో నాకేమీ కనిపించలేదు.

"సరే... వస్తాను..." అంది.

**(ఈ కథ మొదటిసారిగా 'యువ' మాసపత్రికలో ప్రచురితమైంది.)** ■